నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

## ఆర్టీసీలో ఐటీఐ శిక్షణ

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి ఉన్నవారు టీజీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎనిమిది, పదో తరగతి చదివిన వారు అర్హులు. మోటార్ వెహికల్ మెకానిక్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. ఈ నెల 28వ తేదీ దరఖాస్తులకు ఆఖరు తేదీ.మరింత సమాచారం కోసం 9100664452, 6302649844, 040-69400000 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

9100900918
9100900931

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | సోమవారం | 11- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 70 | పేజీలు : 8 | వెల : 4/-






# ఈ అంతస్తులకు అడ్డేలేదా?

- ముడుపులు ఇచ్చుకో.. అంతస్థు పెంచుకో...
- రెసిడెన్షియల్ అనుమతి.. కమర్షియల్ నిర్మాణాలు... నో పార్కింగ్
- మున్సిపల్ ఆదాయానికి రూ. కోట్లలో గండి
- ప్లాన్‌తో పొంతన లేకుండా కొన్ని, అనుమతి లేకుండానే మరికొన్ని! నిబంధనలకు విరుద్ధంగా ఇంకొన్ని
- చోద్యం చూస్తున్న మున్సిపల్ కమిషనర్

**ఆదిబట్ల- నేటి ప్రభాత సూర్య :**

ఓవైపు ఆరోపణలు.. మరోవైపు విమర్శలు.. అయినా ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ తీరు మారడం లేదు. టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరుపై విమర్శలు గుప్పుమంటున్నా.. సైలెంట్‌గా తీసుకుంటున్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ.. అక్రమ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నా.. అనేవాళ్లు అంటూనే ఉంటారు.. మనం చేసే పని చేసుకుందాం.. అన్నట్టుగా వ్యవహరిస్తున్నారాన్న విమర్శలు తరుచుగా వినిపిస్తున్నాయి. యధారాజా.. తథా ప్రజా అన్నట్లుగా ఉన్నతాధికారుల అడుగు జాడల్లోనే కిందిస్థాయి సిబ్బంది నడుస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్న తీరుతో నిబంధనలకు పాతరేస్తూ విచ్చలవిడిగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఆదిభట్ల మున్సిపల్ పరిధి మంగల్ పల్లి కూడలిలో ఎక్కడ చూసినా నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. మున్సిపాలిటీ పర్మిషన్‌లో పొందుపరిచిన ప్లాన్‌కు పొంతన లేకుండా కొన్ని, అనుమతే తీసుకో కుండా మరికొన్ని నిర్మిస్తు న్నారు. ఇక అంతస్తుల పెంపు, సెట్‌బ్యాక్ వదలకపోవడం,ఇలా ఇష్టారీతిగా నిర్మాణాలు చేపడుతున్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత, తాత్కాలిక సిబ్బంది చేతివాటం, పైరవీకారుల వల్ల అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలున్నాయి.



### అక్రమాలకు వత్తాసు

మున్సిపల్ కమిషనర్ పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ఆడింది ఆట.. పాడింది పాటగా తయారైంది. వీరికి కొందరు పైరవీకారులు వత్తాసు పలుకుతున్నారు. “మొదలు భవనం కట్టండి.. అసెస్మెంట్ చేసేటప్పుడు పెనాల్టీ వేస్తామని చెప్పడంతో పలువురు ఇళ్ల నిర్మాణానికి సరైన అనుమతులు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.







